క్లుప్తంగా

'వరికూటి'కి ఘన సత్కారం



వరికూటికి ఘన స్వాగతం పలుకుతున్న శానంపూడి గ్రామస్తులు

సింగరాయకొండ: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో లక్ష గడపలు పూర్తి చేసుకున్న అనంతరం బుధవారం శానంపూడి గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరైన వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబుకు గ్రామ ప్రజలు అఖండ స్వాగతం పలికారు. గ్రామ సర్పంచ్ బల్లెకూర బ్రహ్మయ్య, ఉప సర్పంచ్ కోడిపల్లి రాంబాబు, గ్రామ సచివాలయ కన్వీనర్లు ఆదిపోగు చిన్నా, అడకా శ్రీరాములు, పార్టీ నాయకులు మాదాల నారాయణ, పంతగాని నరసింహారావు,శంకర్, రావినూతల అంకయ్య, ఏడుకొండలు, వీరముని, బాలకోటయ్య, బాలయ్య తదితరులు పాల్గొని అశోక్‌బాబును ఘనంగా సన్మానించారు.

నాబార్డ్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ

కనిగిరి రూరల్: పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సర్పంచ్ ఎం అరవింద లూకా అన్నారు. నాబార్డ్ ఫౌండేషన్ డే సందర్భంగా ప్రొటెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం శిక్షణ పొందిన చాకిరాలలోని మహిళలకు పండ్ల మొక్కలను సర్పంచ్ అరవింద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధి ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

శివాలయం నిర్మాణానికి రూ.2,00,116 విరాళం

సింగరాయకొండ: మండలంలోని మూలగుంటపాడు పంచాయతీలో అమృత డిగ్రీ కాలేజి పక్కన నూతనంగా నిర్మిస్తున్న మల్లికార్జున స్వామి దేవస్థానానికి లింగారెడ్డి రమణారెడ్డి జ్ఞాపకార్థం ఆయన సతీమణి జయప్రద రూ.2,00,116 విరాళం అందించారు. నగదును బుధవారం ఆలయ కమిటీ అధ్యక్షుడు ఉల్చి కమలాదేవి, కోశాధికారి జెట్టి చంద్రశేఖరరెడ్డికి అందజేశారు.

కారు సమాచారం తెలపండి



నిందితులు ఉపయోగించినదిగా అనుమానిస్తున్న కారు

సింగరాయకొండ: మండలంలోని కనుమళ్ల సచివాయం వద్ద కారు అద్దాలు పగలగొట్టి రూ.2.14 లక్షల నగదు చోరీ జరిగిన కేసులో దుండగులు AP26BB 3444లో వచ్చినట్లు సీఐ దాచేపల్లి రంగనాథ్ అనుమానం వ్యక్తం చేశారు. ఈ విషయం సీసీ ఫుటేజీల ద్వారా నిర్ధారణ అయిందని, ఈ కారు వివరాలు తెలిసిన వారు 9121102120, 9121102135, 9121102136కు సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని విజ్ఞప్తి చేశారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

పామూరు: మండలంలోని బొట్లగూడూరు సచివాలయంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం జరుగుతుందని ఎంపీడీఓ వి.శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు, వలంటీర్లు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

ఉపాధి హామీ పనులపై సమీక్ష

గుడ్లూరు: మండలంలోని గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనులపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లకు బుధవారం ఎంపీడీఓ చంద్రసేన్ సమీక్ష నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ పనులు కూలీలు కొలతలు ప్రకారం పనులు చేసుకునేలా చూడాల్సిన బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్లపై ఉందన్నారు. మస్టర్లలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చూడాలన్నారు. టెక్నికల్ అసిస్టెంట్లు పనులను పర్యవేక్షణ చేయాలన్నారు. ఏపీఓ వినయ్, ఈసీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

1588 బేళ్లు అమ్మకం

కందుకూరు: పొగాకు వేలం ప్రస్తుతం జోరుగా సాగుతుంది. బుధవారం కందుకూరు రెండు వేలం కేంద్రాల్లో జరిగిన వేలంలో 1588 బేళ్లు అమ్ముడుపోయాయి. వీటిలో కందుకూరు–1వ వేలం కేంద్రంలో 925 బేళ్లను వేలానికి ఉంచగా 726 బేళ్లు, కందుకూరు–2 వేలం కేంద్రంలో 982బేళ్లకు గాను 862 బేళ్లు అమ్ముడుపోయాయి. అత్యధిక ధరలు వరుసగా రూ.246, రూ.245, అత్యల్ప ధరలు రూ.159, రూ.170 లభించాయి.

కత్తితో పొడిచిన కేసులో ఒకరు అరెస్టు

కనిగిరి రూరల్: పట్టణంలోని పీర్లబావి సమీపంలో ఈనెల 7వ తేదీ రాత్రి రోడ్డుపై కొత్తపేటకు చెందిన నాగార్జునను కత్తితో పొడిచి తీవ్రంగా గాయపర్చిన కేసులో నిందితుడు మల్లికార్జునను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఫిర్యాది నాగార్జున, నిందితుడు మల్లికార్జునకు గతంలో మనస్పర్థలు, చిన్న చిన్న గొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మల్లికార్జున పగ పెంచుకుని కత్తితో విచక్షణ రహితంగా నాగార్జునపై దాడి చేసి గాయపర్చాడు. బుధవారం సాయంత్రం మల్లికార్జునను పామూరు రోడ్డులోని హెరిటేజ్ పాల డైరీ సమీపంలో అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వాలంటీర్లకు వందనం

కొడుకు మాదిరి సేవ చేస్తున్నాడు



నేను కొండపి పంచాయతీ బీసీ కాలనీలో నివాసం ఉంటున్నా. అనారోగ్యంతో నా భర్త పదేళ్ల క్రితం చనిపోయారు. పెద్ద కొడుకు పెళ్లి చేసుకుని వేరు కాపురం ఉంటున్నాడు. చిన్న కొడుకు నా వద్దే ఉంటున్నాడు. మూడేళ్ల క్రితం క్యాన్సర్ బారినపడ్డాను. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం సాయంతో వైద్యం చేయించుకుని బతుకుతున్నా. వైఎస్సార్ చేయూత పథకం లబ్ధిదారును కావడంతో ఒకసారి ఖాతాలో డబ్బు పడింది. రెండోసారి ఎవరిదో కరెంటు బిల్లు నా ఆధార్‌కు అనుసంధానం కావడంతో పథకం ఆగింది. మా వలంటీర్ ప్రవీణ్‌కు విషయం చెప్పగా.. ఒకటికి పదిసార్లు విద్యుత్ కార్యాలయం చుట్టూ తిరిగి తప్పును సరిచేయించాడు. దీంతో చేయూత పథకం కింద వరుసగా డబ్బు వస్తోంది. నేనున్న పరిస్థితిలో వలంటీర్ నాకు సాయం చేయకుంటే ఆ పథకం వచ్చేది కావు. కరోనా సమయంలో సైతం మా వలంటీర్ ఇంటికి వచ్చి పింఛను అందించాడు. కడుపున పుట్టకపోయినా నా కొడుకు మాదిరి సేవ చేస్తున్నాడు.

– జి.జాలమ్మ, బీసీ కాలని, కొండపి

మా వలంటీర్ చాలా సహాయం చేసింది



నా సొంతూరు నెల్లూరు జిల్లా కందుకూరు. కానీ చాలా ఏళ్లుగా సింగరాయకొండలోని సుందర్‌నగర్‌లో నా కుమార్తె వద్ద ఉన్నా. నాకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేకపోవడంతో పింఛను కూడా వచ్చేది కాదు. మా వలంటీర్ కాసా నవీన సాయంతో ఆధార్, రేషన్ కార్డు వచ్చాయి. వృద్ధాప్య పింఛను కూడా మంజూరు చేయించింది. కరోనా సమయంలో నేను కందుకూరులో ఉన్నా. కరోనా బారిన పడి ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు వలంటీర్ నవీన కందుకూరు వచ్చి నాకు పింఛను డబ్బు అందజేసింది. గతంలో నా కుమారుడు నన్ను సరిగా చూడకపోవడంతో నా కుమార్తె వద్ద ఉన్నా. పింఛను కూడా వస్తుండటంతో నా కుమారుడు కందుకూరులోని ఇంటికి తీసుకెళ్లి నన్ను ఇప్పుడు బాగా చూసుకుంటున్నాడు. నాకు ఇంత సాయం చేసిన వలంటీర్ నవీనకు, జగన్ ప్రభుత్వానికి రుణపడి ఉంటా.

– చలంచర్ల పోలమ్మ, సుందర్‌నగర్, సింగరాయకొండ

వలంటీర్ వల్లే నాకు ఆపరేషన్ జరిగింది



నేను లింగసముద్రం మండలం పెదపవనిలో నివాసం ఉంటున్నాను. ఇంటి ముందు రోడ్డుపై వెళుతూ కాలుజారి పడి కాలు విరిగింది. ఆరోగ్యశ్రీ కార్డు ఉంటే ఉచితంగా చేస్తామని వైద్యులు చెప్పారు. అయితే అప్పటికీ నాకు ఆరోగ్యశ్రీ కార్డు లేకపోవడంతో వలంటీర్ గుత్తి మల్లికార్జున సచివాలయానికి వెళ్లి కార్డుకు దరఖాస్తు చేశాడు. రెండు రోజుల్లోనే ఆరోగ్యశ్రీ కార్డు మంజూరైంది. వలంటీర్ వెంటనే కార్డును వైద్యశాలకు తీసుకు రావడంతో వైద్యులు నాకు ఉచితంగా ఆపరేషన్ చేశారు. వలంటీర్ దయ వల్లే నాకు ఆపరేషన్ జరిగింది. నా కుటుంబసభ్యులు దూరంగా ఉన్నా నా సొంత కుమారుడిలా నన్ను కాపాడాడు.

– పోటువల్లి శ్యామలమ్మ, పెదపవని

రాష్ట్రంలో ప్రజారంజక పాలన

- జగనన్న సురక్షతో ఇంటికే ఉచిత సేవలు
- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



కనిగిరిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

వెలిగండ్ల: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. వెలిగండ్ల గ్రామ సచివాలయంలో బుధవారం జరిగిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో ఏమైనా పథకాలు రావాలంటే జన్మభూమి కమిటీలకు డబ్బులు ఇస్తేనే పనులు జరిగేవన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ పథకాలు ఇంటికే వస్తున్నాయన్నారు. సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా ఆర్థిక భరోసా ఏర్పడిందని తెలిపారు. నాలుగేళ్ల పాటు సకాలంలో వర్షాలు కురవడంతో పంటలన్నీ బాగా పండి రైతులంతా సంతోషంగా ఉన్నారన్నారు. పంటనష్ట బీమా పథకం కింద ఒక్క వెలిగండ్ల మండలంలోనే రూ.8.23 కోట్లు రైతుల ఖాతాల్లో జమయ్యాయని పేర్కొన్నారు. జేసీఎస్ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్‌ను, జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, వెలిగండ్ల ఎంపీటీసీ సభ్యులు చిలకల వెంకటేశ్వరరెడ్డిలను ఘనంగా సన్మానించారు. తహసీల్దార్ చిలకల నాగార్జునరెడ్డి, జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ తాతపూడి మేరిపుష్ప, జేసీఎస్ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, పీఏసీఎస్ చైర్మెన్ కాకర్ల వెంకటేశ్వర్లు, ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి కుప్పనబోయిన పద్మావతి, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, మెడికల్ కౌన్సిల్ రాష్ట్ర సభ్యులు పెరుగు మురళి కృష్ణ, పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: జగనన్న సురక్ష పథకం ద్వారా క్షేత్ర స్థాయిలో అన్ని సమస్యలు సులువుగా సమస్యలు పరిష్కారమవుతాయని తహసీల్దార్ ఎస్ హరిబాబు, ఎంపీడీఓ జీవీ క్రిష్టారావు, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ కత్తి రాజారావు అధ్యక్షతన ఎంపీడీఓ బృందం, పెద్ద గొల్లపల్లిలో తహసీల్దార్ ఎస్. హరిబాబు బృందాలు జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ బలరామిరెడ్డి సచివాలయాల మండల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, సర్పంచ్‌లు కత్తిరజారావు, అరుణ, కార్యదర్శులు బ్రహ్మచారి, కన్వీనర్లు, ఇతర నేతలు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: ప్రతి అర్హుడికి జల్లెడపట్టి మరీ సంక్షేమ పథకాలను అందచేయాలన్నదే జగనన్న సురక్ష పథకం లక్ష్యమని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక 7, 12 సచివాలయాల్లో బుధవారం జగనన్న సురక్ష పథకం కింద లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాల పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ అర్హత కలిగిన ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదనే ఉన్నత ఉద్దేశంతో ప్రభుత్వం జగనన్న సురక్ష అమలు చేసినట్లు తెలిపారు. అధికారులు, సచివాలయ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న సీఎం వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డికి మనమంతా అండగా నిలవాలన్నారు. చైర్మన్ అబ్దుల్ గఫార్, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, ఏఎంసీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి, మాణిక్యరావు, పట్టణ జేసీఎస్ కన్వీనర్ వేల్పుల వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్లు, ఇతర నేతలు పాల్గొన్నారు. మండలంలోని తమ్మగుంట, తక్కెళ్లపాడు సచివాలయాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి పాల్గొన్నారు. జేసీఎస్ కన్వీనర్ అట్లా రామచంద్రారెడ్డి, ఎంపీడీఓ జీవీబీ మల్లికార్జునరావు, తహసీల్దార్ యు పుల్లారావు, సర్పంచ్‌లు, ఇతర నేతలు పాల్గొన్నారు.

పామూరు: సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా జాతిపిత మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కలలుగన్న గ్రామ స్వరాజ్యంను సాకారం చేసిన ఏకైక సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి అని ఎంపీపీ గంగసాని లక్ష్మి, తహసీల్దార్ సురేష్, జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, ఎంపీడీఓ వి.శ్రీనివాసులు అన్నారు. మండలంలోని బొట్లగూడూరు, దూబగుంట్ల గ్రామాల్లో బుధవారం ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, ఈఓఆర్డీ వి.బ్రహ్మానందరెడ్డి, కో ఆప్షన్ నాయబ్‌రసూల్, కందుల శ్రీనివాసరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, రాధాకృష్ణ, ఎంపీటీసీ పోలినేని శ్రీను, సచివాలయ మండల కన్వీనర్ ఖాదర్‌బాషా, గట్లా విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లి: మండల పరిధిలోని లక్ష్మక్కపల్లి, గుంటుపల్లి గ్రామాల్లో బుధవారం జగనన్న సురక్ష గ్రామసభలు నిర్వహించి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎంపీడీఓ ఆర్ శ్రీనివాసులరెడ్డి, ఈఓఆర్డీ నాగమల్లేశ్వరి, కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం, యూత్ అధ్యక్షుడు మేకల మాల్యాద్రి, ఎంపీపీ అత్యాల జపన్య, సచివాలయాల మండల కన్వీనర్ సుదర్శనం, ఎంపీటీసీ సభ్యులు భూమిరెడ్డి కొండారెడ్డి, శాసం పేరమ్మ, నాయకులు పాల్గొన్నారు.



వెలిగండ్లలో ఎమ్మెల్యే బుర్రాను సన్మానిస్తున్న నేతలు



హెచ్‌ఎంపాడులో ధ్రువీకరణపత్రాలు అందజేత

నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



వాటర్ పైప్‌లైన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

కనిగిరి రూరల్: పట్టణంలోని అన్ని వార్డుల్లో నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికతో చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. పట్టణంలోని 11వ వార్డులో 15వ ఆర్థిక సంఘ నిధులు రూ.25లక్షలతో చేపట్టిన వాటర్ పైప్‌లైన్ నిర్మాణాన్ని బుధవారం ఎమ్మెల్యే బుర్రా చేతుల మీదుగా ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యేమాట్లాడుతూ వాటర్ ట్యాంకర్ల ద్వార జరిగే నీటి రవాణాను తగ్గించే చర్యల్లో భాగంగానే నీటి లభ్యత ఉన్న వార్డుల్లో ప్రత్యేకంగా డీప్ బోర్‌వెల్‌తో వాటర్ పైప్‌లైన్ వేస్తున్నట్లు తెలిపారు. మరో రూ.28 లక్షలతో త్వరలో 3,4 వార్డుల్లో కూడా వాటర్ పైప్‌లైన్ నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. తద్వార ప్రస్తుతం జరుగుతున్న వాటర్ ట్యాంకర్ల సరఫరా సుమారు 55 ట్రిప్పుల వరకు తగ్గుతుందని వెల్లడించారు. మున్సిపాలిటీలో సుమారు రూ.8 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైన్లు, వివిధ అభివృద్ధి పనులు జరిగినట్లు తెలిపారు. రూ.40 లక్షలతో శ్మశాన వాటిక అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వివరించారు. దశలవారీగా మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ రూ. 25లక్షల వాటర్ స్కీంతో 11వ వార్డులోని కాశిరెడ్డి కాలనీ, దేవాంగనగర్, టకారిపాలెం, కొండ కింద కాలనీ తదితర ప్రాంతాలకు ప్రతి వీధిలో పబ్లిక్ కుళాయిలను ఏర్పాటు చేసి నీటిని అందిస్తున్నట్లు చెప్పారు. మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, వైస్ చైర్మన్‌లు పులి శాంతి గోవర్ధన్, మాణిక్యరావు, జే సీఎస్ పట్టణ కన్వీనర్ వేల్పుల వెంకటేశ్వర్లు, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, కౌన్సిలర్లు, ఇతర నేతలు పాల్గొన్నారు.

రైతులు విధిగా ఈ క్రాప్ చేయించుకోవాలి

కనిగిరి రూరల్: రైతులు విధిగా ఈ క్రాప్ నమోదు, ఈకేవైసీ నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఎస్ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని యడవల్లి ఆర్‌బీకే పరిధిలో జరుగుతున్న ఈ క్రాప్ నమోదును బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు ప్రస్తుతం జరుగుతున్న ఈ క్రాప్ అప్‌డేట్ వర్షన్ విధానం, జియో ఫెన్సింగ్ ఏ విధంగా చేస్తున్నారో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఈ క్రాప్, ఈకేవైసీ చేయించుకుంటే క్రాప్ ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ తదితర ప్రభుత్వ పథకాలు, రాయితీలకు అర్హులు అవుతారని తెలిపారు. ఏడీఏ ఈ వెంకటరమణ, వ్యవసాయాధికారి పి.జోత్స్నాదేవి, బి.విక్రం, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నేడు జగనన్న సురక్ష గ్రామసభలు

ఉలవపాడు: మండల పరిధిలోని మన్నేటికోట, ఆత్మకూరు గ్రామాల్లో గురువారం జగనన్న సురక్ష గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ చెంచమ్మ తెలిపారు. ఉదయం 9 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి పాల్గొంటారని పేర్కొన్నారు.

గుడ్లూరు: మండలంలోని పూరేటిపల్లి, అమ్మవారిపాలెం గ్రామాల్లో గురువారం జగనన్న గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీఓ చంద్రసేన్ తెలిపారు. అమ్మవారిపాలెంలో తహసీల్దార్ సూర్యనారాయణ సింగ్ బృందం ఆధ్వర్యంలో, పూరేటిపల్లిలో ఎంపీడీఓ బృందం ఆధ్వర్యంలో గ్రామసభలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

వలేటివారిపాలెం: మండలంలోని శాఖవరం, నూకవరం సచివాలయాల్లో జగనన్న సురక్ష గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీఓ షేక్ రఫీక్‌అహ్మద్ తెలిపారు. నూకవరం సచివాలయంలో తహసీల్దార్ సుందరమ్మ అధ్వర్యంలో, శాఖవరం సచివాలయంలో ఎంపీడీఓ రఫీక్ అహ్మద్ ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

లింగసముద్రం: మండల కేంద్రమైన లింగసముద్రం1,–2 గ్రామ సచివాలయాల వద్ద గురువారం జగనన్న సురక్ష గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీఓ శేషుబాబు తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి పాల్గొంటారన్నారు. మండలస్థాయి అధికారులు ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు హాజరు కావాలని కోరారు.

జగనన్న సురక్షతో సత్వర సేవలు



శానంపూడిలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న జేసీ శ్రీనివాసరావు



ఎం.నిడమానూరులో సర్టిఫికెట్లు అందిస్తున్న అశోక్‌బాబు

సింగరాయకొండ: మండలంలోని శానంపూడి, బింగినపల్లి గ్రామాల్లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. శానంపూడిలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరావు పాల్గొని కార్యక్రమ ఉద్దేశం, ప్రయోజనాలను వివరించారు. వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు వలంటీర్లతో సమీక్షించారు. శానంపూడిలో 845 మందికి, బింగినపల్లిలో 476 మదికి సర్టిఫికెట్లు అందజేశారు.

➤ జరుగుమల్లి మండలంలోని పాలేటిపాడు, నర్సింగోలులో జగనన్న సురక్ష నిర్వహించారు. నర్సింగోలులో 787 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓలు షేక్ జమీఉల్లా, జలజాక్షి, తహసీల్దార్లు సీహెచ్ ఉష, సీహెచ్ ఉషారాణి, గ్రామ సర్పంచ్ బల్లెకూర బ్రహ్మయ్య, జెట్టి విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ ఎస్.రవికుమార్‌రెడ్డి, పార్టీ ప్రధానకార్యదర్శి యన్నాబత్తిన చిన్నా తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు: జగనన్న సురక్షతో ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. మండలంలోని మర్లపాడులో జగనన్న సురక్ష కార్యక్రమంలో జేసీ శ్రీనివాసులు, ఎం.నిడమానూరులో వరికూటి అశోక్‌బాబు పాల్గొన్నారు. అనంతరం ప్రజలకు ధ్రువీకరణ పత్రాలు అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవరావు, ఎంపీడీఓ రత్నజ్యోతి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, సర్పంచులు, పిడగురాళ్ల వెంకట శేషమ్మ, తాళ్లూరి ఆశీర్వాదం, ఉప సర్పంచి కాకుమాని సుబ్బారావు, వాకా బాలకృష్ణారెడ్డి, ఎంపీటీసీ మేళం చిన్నమ్మాయి, సచివాలయ కన్వీనర్ పిడుగురాళ్ల అనిత పాల్గొన్నారు.

మద్రిపూడి: మండలంలోని తంగెళ్ల గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో వరికూటి అశోక్‌బాబు పాల్గొని సర్టిఫికెట్లు అందజేశారు. గ్రామంలో 779 మందికి సర్టిఫికెట్లు అందించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఎస్‌కే కుర్షద్‌బీ, ఎంపీడీఓ బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీను, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

కొండపి: మండలంలోని ఇలవర గ్రామంలో ఎంపీడీఓ రమణమూర్తి అధ్యక్షతన, గోగినేనివారిపాలెం గ్రామంలో తహసీల్దార్ టి.నరసింగరావు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ డి.ప్రసన్న, మాజీ సర్పంచ్ దివి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ మన్నెం కొండయ్య, ఎస్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పొన్నలూరు: మండలంలోని కె అగ్రహారం, కోటపాడు సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. మండలంలో ఇప్పటి వరకు 12 సచివాలయాల పరిధిలో 8,865 మందికి సర్టిఫికెట్లు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, ఎంపీడీఓ కల్పన, ఈఓఆర్డీ నాగేశ్వరరావు, సర్పంచ్‌లు మార్తాల వెంకటేశ్వరరెడ్డి, ఎస్‌కే చినమస్తాన్, నారపురెడ్డి మహేష్, కప్పల దానియేలు, నాగిరెడ్డి సుబ్బారెడ్డి, ముత్తంగి మహేష్, కల్లూరి వెంకటేశ్వరరెడ్డి, బాలు ఈశ్వర్‌రెడ్డి, పిల్లి మాల్యాద్రిరెడ్డి, నేలపాటి పెద్దులు పాల్గొన్నారు.



ఇలవరలో సర్టిఫికెట్లు అందిస్తున్న ఎంపీడీఓ రమణమూర్తి



తంగెళ్లలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న అశోక్‌బాబు



కె.అగ్రహారంలో మహిళకు సర్టిఫికెట్ అందజేస్తున్న అధికారులు

గడప గడపలో సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్
- సాగు భూముల పంపిణీకి కృషి



కోడిగుడ్లపాడులో బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

పామూరు: గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండలంలోని నుచ్చుపొద సచివాలయ పరిధిలోని తూర్పు కోడిగుడ్లపాడు, పోతవరం, జంగాలపల్లె గ్రామాల్లో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బుర్రా గ్రామాల్లో సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జంగాలపల్లె గ్రామస్తులు డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా తక్షణం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన చెనికల లక్ష్మీదేవి రెవెన్యూకు సంబంధించి ఒకేఖాతాల్లో వేర్వేరుగా ఉన్నాయని ఆయన దృష్టికితేగా సమస్య పరిష్కరించాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు.

జంగాలపల్లె గ్రామానికి చెందిన మహిళలు తాము పేదలమని, తమ రెవెన్యూ పరిధిలో ఉన్న భూమిని రెండు ఎకరాల వంతున ఇచ్చి ఆదుకోవాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి న్యాయంచేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ, కులం, మతాలకు అతీతంగా అర్హులందరికీ వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని ఎమ్మెల్యే అన్నారు.

సమస్యల పరిష్కారంలో అలసత్వం వీడాలి

గ్రామాల్లో సమ్యల పరిష్కారంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు అలసత్వం లేకుండా అంకితభావంతో పనిచేసి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే సచివాలయ సిబ్బందికి సూచించారు. ముందుగా సర్పంచ్ దారపనేని కొండబాబు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి, జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఏసురత్నం, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, సర్పంచ్ దారపనేని కొండబాబు, ఎంపీటీసీ బొట్లా నాగార్జున, కోఆప్షన్ నాయబ్‌రసూల్, సచివాలయాల మండల కన్వీనర్ ఖాదర్‌బాషా, గట్లా విజయబాస్కర్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ చెనికల శ్రీను, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.